**www.suryaa.com**

## అయ్యప్ప భక్తులకు 134 ప్రత్యేక రైళ్లు



హైదరాబాద్, మేజర్‌న్యూస్: శబరిమలకు వెళ్లే అయ్యప్పస్వామి భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణమధ్య రైల్వే రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి కొల్లంకు 134 రైళ్లను నడిపించనుంది. ఈ నెల 12 నుంచి వచ్చేనెల 17వ తేదీ వరకు ఆయా రైళ్లు వివిధ స్టేషన్ల నుంచి రాకపోకలు సాగిస్తాయి. హైదరాబాద్, కాకినాడ టౌన్, నిజామాబాద్ విజయవాడ, మచిలీపట్నం, నర్సాపూర్, సిర్పూర్ కాగజ్‌నగర్, కరీంనగర్, ఔరంగాబాద్, అకోలా, ఆదిలాబాద్, తిరుపతి స్టేషన్ల నుంచి ఆయా రైళ్లు రాకపోకలు సాగిస్తాయి.